

37 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - గొల్లప్రోలు (పిఠాపురం)

మండలంలోని తాటిపర్తి 1, 2 సచివలయాల పరిధిలో 37 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి బి రాజేంద్రకుమార్‌ను వివరణ కోరగా రెండు సచివాలయాల పరిధి లో 53 మంది వాలంటీర్లు ఉన్నారని, శనివారం 37 మంది స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను అందజేశారని తెలిపారు.


రాజీనామా పత్రాలను చూపుతున్న వాలంటీర్లు

సమస్యాత్మకంపై ప్రత్యేక దృష్టి

- హింసాత్మక ఘటనలకు తావులేకుండా నిఘా
- ఎన్నికలు సజావుగా జరగడమే లక్ష్యం
- విస్తృతంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రతిష్టాత్మక సార్వత్రిక ఎన్నికల్లో పైచేయి కోసం పార్టీలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా ఎత్తులు వేస్తున్నాయి. ప్రలోభాలకు గురిచేసి విజయం సాధించేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు పోలీసులు అన్ని విధాలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రధానంగా ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నారు. జిల్లాలో 1,637 పోలింగ్ కేంద్రాల్లో 15,99,065 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. ఇందులో పురుష ఓటర్లు 7,88,105 మంది, 8,10,781 మంది స్త్రీ ఓటర్లు, 179 మంది ఇతరులుగా ఉన్నారు. కాకినాడ పార్లమెంట్, ఈ పరిధిలో 7 నియోజకవర్గాల్లో ఇబ్బందులను పరిష్కరించేందుకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసింది. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులతోపాటు కేసులున్న వారి పట్ల నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి బైండోవర్ చేస్తున్నారు. జిల్లాలో 160 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటిని ప్రత్యేకంగా గుర్తించి ప్రశాంత వాతావరణానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

2,500 మందికిపైగా పోలీసు బందోబస్తు

జిల్లాలో జరగనున్న 7 నియోజకవర్గాల్లో ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లకు ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అడిషనల్ ఎస్‌పిలతోపాటు డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతోపాటు, మిగిలిన ఎఎస్ఐలు, హెచసిలు, కానిస్టేబుల్స్, హోంగార్డులు, ఆర్మీ రిజర్వుడు, స్పెషల్ పోలీసులు ఇలా 2,500 మందికి పైనే బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర బలగాలను అందుబాటులో ఉంచారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల అధికారులు ఓటర్ల భద్రతకు సిఐ, ఎస్ఐ స్థాయి అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. వీరు బాడీ టచ్ కెమేరాలు ధరించి ఉంటారు. ప్రతి పోలింగ్ బూత్ పోలీస్ సీసీ కెమేరాలతో కంట్రోల్ రూముకు అనుసంధానం చేస్తారు. వీటి ద్వారా బూత్ స్థాయిలో శాంతిభద్రతలపై ఎప్పటికప్పుడు నిర్దిష్టమైన పర్యవేక్షణ చేయడానికి వీలుంటుంది. ఇలా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నారు.

రౌడీ షీటర్లపై బైండోవర్


కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పోలీసు బలగాలు(ఇన్‌సెట్‌లో వాహనాల తనిఖీలు)

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించడం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతున్నారు. అందుకోసం ఆయా ప్రాంతాల్లో ఉన్న రౌడీషీటర్లను పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. గత ఎన్నికల్లో వివాదాలకు కారకులైన వారు, రాజకీయ వివాదాలు, ఘర్షణల్లో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను బైండోవర్ చేసి, ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

జిల్లాలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నారు. ప్రధానంగా ముఠా కక్షలు, గ్రూపుల కక్షలు ఉన్న ప్రాంతాలను నాలుగు విభాగాలుగా విభజించి అందుకు అనుగుణంగా బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. 160 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతోపాటు గ్రూపుల నాయకులు, ఇతర నాయకులపై కూడా నిఘాను కొనసాగిస్తున్నారు.

అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా

ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద వ్యక్తులతోపాటు నేరచరిత్ర కలిగిన వారిపై పోలీసులు నిఘా ఉంచారు. ప్రత్యేక సమాచారం ద్వారా అలాంటి వారి కదలికలను కని పెడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో చిచ్చు పెట్టే వారితోపాటు గొడవలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గతంలో ఎన్నికల సందర్భంగా రచ్చ చేసిన వారిపై కూడా నిఘా ఉంచారు.

14 చెక్ పోస్టుల ఏర్పాటు

సార్వత్రిక ఎన్నికల తరుణంలో ప్రధాన ప్రాంతాల్లో పాతవి 10 ఉండగా కొత్తగా మరో 4 చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దులతోపాటు డివిజన్ కేంద్రాల్లోనూ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. యానాం, తుని, రంగంపేట, గండేపల్లిలలో చెక్ పోస్టులున్నాయి. డబ్బు, మద్యం, ఇతరత్రా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

తుపాకులను స్వాధీనం

జిల్లాలోని పలువురు నేతలతోపాటు ఇతర వర్గ నాయకులు,ప్రజల వద్ద ఉన్న లైసెన్సుడు తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో 324 తుపాకులకు అనుమతి ఉండగా, ఇప్పటికే 263 స్వాధీనం చేసుకున్నారు. వీటిని తిరిగి కౌంటింగ్ పూర్తయిన తర్వాత తిరిగి అప్పగిస్తారు. అత్యవసర సేవల కోసం 61 తుపాకులను మినహాయింపు ఇచ్చారు.

సమస్యాత్మక గ్రామాల్లో కవాతు

ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో కవాతు జిల్లా పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్, ఇతర అధికారులు

నిబంధనల ప్రకారమే ఎన్నికల నిర్వహణ

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారమే ఎన్నికల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. శనివారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా విజయవాడ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ నివాస్‌తోపాటు, ఎస్‌పి ఎన్.సతీష్‌కుమార్, జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు తొలగింపులకు సంబంధించి ఫారం 6, 7, 8ల పరిష్కారం, సీ విజిల్ యాప్‌లో నమోదైన ఫిర్యాదులు వాటి పరిష్కారం, ఎంసిసి కేసుల రిపోర్టు, ఎన్నికల సీజర్ మ్యానేజ్‌మెంట్, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, అంతర జిల్లా, అంతర రాష్ట్ర చెక్‌పోస్టుల తనిఖీ అంశాలు, జిల్లాలో ఎన్నికల సక్రమ నిర్వహణకు అవసరమైన సన్నద్ధత ఇతర ఎన్నికల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నాటికి ఓటరు జాబితాపై నమోదైన అభ్యంతరాల పరిష్కారించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సీ విజిల్ యాప్ నమోదైన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిపిఒ కె.భారతిసౌజన్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి శ్రీనివాస్, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, డిఎల్‌డిఒలు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన చేశారు. ఈ పర్యటనలో భాగంగా శనివారం తాడేపల్లిగూడెంలోని శ్రీ సాయి కోల్డ్ స్టోరేజీలను సందర్శించారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజ్ నిర్వహణపై విద్యార్థులకు సిబ్బంది వివరించారు. విభాగాధిపతి డాక్టర్ బి.కృష్ణ కాంత్ పారిశ్రామిక సందర్శన యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ పర్యటనలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ జె.శ్రీసాయిపల్లవి, ఎస్.రెహమాన్ పాల్గొన్నారు.



సాయి కోల్డ్ స్టోరేజ్‌ను సందర్శించిన విద్యార్థులు

కళా రూపాల ప్రదర్శన అభినందనీయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రయివేటు విద్యా సంస్థల విద్యార్థులతో కళారూపాల ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఎంఎల్‌సి సురభి వాణిదేవి అన్నారు. శనివారం స్థానిక రామారావుపేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో కాకినాడ, పెద్దాపురం శ్రీ ప్రకాష్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో హరివిల్లు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి వాణిదేవి మాట్లాడుతూ ఒక ప్రయివేటు పాఠశాల కళలలకు, వివిధ సంస్కృతులకు ప్రాధాన్యత ఇవ్వడం, వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల సంస్కృ తులకు చెందిన కళారూపాలను ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. మరో ముఖ్య అతిథి గీతా భాస్కర్ మాట్లాడుతూ విద్యా ర్థులు రూపొందించిన ఈ సాంస్కృతిక కళాఖం డాలు వివిధ సంస్కృతుల పట్ల అందరిలో అవగాహన పెంచాయన్నారు. ప్రముఖ చంటి పిల్లల డాక్టర్ శ్రీరామ గణేష్ మాట్లాడుతూ ఇటు వంటి కళలు, కళారూపాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయటం వల్ల వారిలో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల సంస్కృతిలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

సెలవుల్లో తరగతులను నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నూకరాజును ఎస్ఎఫ్ఐ బృందం కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకి ఇప్పటికే పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. కాకినాడ జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఇంటర్మీడియట్ కళాశాల యాజమాన్యాలు వేసవి సెలవులు ఇవ్వకుండా విద్యార్థులును మానసికంగా వేధించడం దుర్మార్గమన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులను క్లాస్‌లకు రాకపోతే ఫెయిల్ అయిపోతారని భయపెట్టి మానసికంగా వేధిస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ కాలెండర్ ప్రకారం మే 31వ తేదీ వరకు ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలకు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. కావున తక్షణమే ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు సెలవు ప్రకటించాలని, సెలవులు ప్రకటించని విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని, విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నటువంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోపాల్, ఆదర్శ కార్తీక్, రోహిత్ పాల్గొన్నారు.


ఇంటర్‌మీడియట్ అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆలయానికి రూ.2.82 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2.82 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,34,080, అన్నదాన విరాళాల ద్వారా రూ.42,670, కేశఖండన ద్వారా రూ.5,760, తులాభారం ద్వారా రూ.100 ఆదాయం సమకూరినట్లు చెప్పారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు. ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఉదయం నుంచి యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారు. యాత్రికులకు ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వర రావు, ధర్మకర్తలు, అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న సేవకులు

ఘనంగా వార్షిక దినోత్సవం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడులోని అఖిల్ ఐఐటి టాలెంట్ స్కూల్ వార్షిక దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. శనివారం సంస్థ కరస్పాండెంట్ గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతిభా వంతులకు సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులు చెప్పిన భగవద్గీతలో శ్లోకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకుట్టుకున్నాయి.


గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు అందుకున్న వారితో గంగాధర్

ఆరోగ్య ఆహార పరిరక్షణ కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రాజపూడి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద శనివారం ఆరోగ్య ఆహార పరిరక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమ్మాజి పాల్గొని మాట్లాడారు. గర్భిణీ అయిన దగ్గర నుంచి వెయ్యి రోజుల వరకూ ఉన్న ప్రాముఖ్యను వివరిం చారు. గర్భిణీ ఏ ఏ సమయాల్లో ఎటువంటి ఆహారం తీసుకోవాలి? ఏ విధమైన ఆరోగ్య పరీక్ష లు చేయించుకోవాలి? అనే అంశాలపై వివరిం చారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎన్ లోవలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌ఒ సూర్యకుమారి, ఎఎన్ఎం భవాని, పండమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మి, కృష్ణవేణి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.


గర్భిణుల ఆరోగ్య సంరక్షణపై మాట్లాడుతున్న అమ్మాజీ

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గండేపల్లి

రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట సిఐ లక్ష్మణరావు తెలిపారు. శనివారం మండలంలోని జెడ్ రాగంపేట గ్రామంలో ఎస్ఐ ఎన్ రామకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఓటు హక్కును ప్రశాంతవాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల్లో భాగస్వాములు కావద్దని అన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి కేసులు నమోదు అయినా అవి జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

నాగులపల్లిలో వాలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన పి.నూకరెడ్డిని వాలంటీర్ విధుల నుంచి తొలగించినట్లు ఎంపిడిఒ నారాయణ రావు శనివారం తెలిపారు. రెండు రోజుల కిందట నాగులపల్లిలో జరిగిన వైసిపి ఎన్నికల ప్రచారంలో నూకరెడ్డి పాల్గొన్నట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి వాస్తవమని తేలడంతో విధుల నుంచి తొలగించినట్లు చెప్పారు. వాలంటీర్లు ఎటువంటి రాజకీయ ప్రచారాలలో పాల్గొనకూడదని ఎన్నికల సంఘం ఆదేశాల ఉన్నాయని, కావున వాలంటీర్లు ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.

కార్టూ'నిజం'



జోరందుకున్న ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. **సామర్లకోట** స్థానిక 29, 30 వార్డుల్లో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక మెహర్ కాంప్లెక్స్ సెంటర్ వద్దగల గణపతి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైసిపి కౌన్సిలర్‌లు కరణం రాజ్‌కుమార్, లాయర్ శ్రీను ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పాగా సురేష్ కుమార్, సేపేని సురేష్, పాలిక కుసుమ, రెడ్డి లోవకుమారి, నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, చిట్టీమాని శ్రీనివాసరావు, పాల్గొన్నారు. **శంఖవరం** మండలంలోని కొంతంగి, తాళ్లపాలెం గ్రామాల్లో వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరపుల సుబ్బారావు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని యల్లమిల్లి, నాయకంపల్లి గ్రామాల్లో టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో టిడిపి శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు పోతుల మోహన్రావు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, పెనుమర్తి భాస్కరరావు, పాలకుర్తి ఆదినారాయణ పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక 5, 6, 7, 9 వార్డులతోపాటు, మండలంలోని చిత్రాడ గ్రామంలో శనివారం మాజీ ఎంఎల్ఎ వర్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థి పవన్ కళ్యాణ్ గాజు గ్లాసుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్ళి కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ మండల అధ్యక్షులు రెడ్డం భాస్కరరావు, ఎస్ గంగాధరరావు, అల్లుమల్లు విజయ్ కుమార్, బర్ల అప్పారావు, పిల్లి చిన్న, పాల్గొన్నారు.

చల్ల చల్లగా పుచ్చకాయ్...

ప్రజాశక్తి - తాళ్లరేవు

అసలే వేసవి తాపం, ఎన్నికల హడావిడి, ప్రచారాలు జోరుగా సాగుతుండడంతో ఆయా పార్టీల కార్యకర్తలు ఎండ వేడిమిని తట్టుకోలేక హీటెక్కిపోతున్నారు. దీన్ని గమనించిన ఓ నాయకుడు కార్యకర్తలందరికీ చల్లచల్లగా పుచ్చకాయ ముక్కలు కోసి ఇచ్చి అందరినీ కూల్ చేశాడు. వైసిపి ప్రచారంలో భాగంగా పొన్నాడ సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ పటవల వచ్చిన సందర్భంగా స్థానిక వైసిపి నాయకుడు కొటికలపూడి చంద్రశేఖర్ సుమారు 60 కేజీల పుచ్చకాయలు తెచ్చి అందరికీ ముక్కలు కోసి అందించాడు. దీంతోపాటు మజ్జిగ, కూల్ డ్రింక్స్ అందించడంతో ఎండ వేడిమి నుంచి కార్యకర్తలు చల్లబడ్డారు.


కార్యకర్తలకు పుచ్చకాయలు అందిస్తున్న నాయకులు

8న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్యాంసుందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఇప్పటికే అమల్లో ఉన్న కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్షించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో ఎంపిటిసి సభ్యులు, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పెరుగుతున్న కుటుంబ ఖర్చులు నేపథ్యంలో మహిళా ఆర్థిక స్వాలంబనకు వినయ్ సుంకర ఫౌండేషన్ కృషి చేస్తుందని మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, వీరా స్వామీ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రవరం గ్రామంలో 90 మంది మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్‌పై శిక్షణను ఇచ్చారు. ఈ నేపథ్యంలో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. శిక్షణ పొందిన మహిళలు ఇంటి వద్దనే వృత్తిని కొనసాగిస్తూ ఆర్థికంగా కుటుంబానికి చేదోడువాదోడుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయబాబు, వడ్డీ బాబు, నాని చిదంబరం, జోకా పెద్దబాబు, వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో మాజీ సర్పంచ్ దాసరి తాతాజీ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక యువకులు శనివారం స్థానిక బస్సు సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు.

నేరాలు ఘోరాలు

సారా స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని నుంచి సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తమ సిబ్బందితో తాడిపూడి గ్రామ శివారున నాటు సారా తరలిస్తున్న గ్రామానికి చెందిన విప్పర్తి వరప్రసాద్ను అదుపులో తీసుకున్నారు. అతను వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీన చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిని కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న దేవస్థానం వారి పార్కింగ్ ప్రదేశంలో శనివారం మోటార్‌సైకిల్ చోరీ జరిగింది. వివరాలు ఇవి.. సీతానగరం మండలం సీతానగరానికి చెందిన పేపకాయల సుబ్రహ్మణ్యం దంపతులు శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చారు. వారు తమ మోటార్ సైకిల్ను దేవస్థానం వారి పార్కింగ్ ప్రదేశంలో నిలుపుదల చేశారు. అనంతరం వారు రేగేడు తీసుకుని స్వామివారి దర్శనానంతరం వెళ్లారు. వారు తిరిగి వచ్చేసరికి తమ మోటార్ సైకిల్ లేకపోవడంతో పార్కింగ్ పాటదా రుడిని అడిగారు. అయితే తమకు ఏమీ సంబంధం లేద ని పార్కింగ్ పాటదారుడు పొంతలేని సమాధానం చెప్పా డు.బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

తహశీల్దారు వద్ద నిందితుల బైండోవర్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని జగన్నాథపురంలో పలువురు నిందితులను తహశీల్దారు వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్ఐబి ఎస్ఐ కె.వి స్వామి తెలిపారు. మండలానికి చెందిన 9 మందిని బెండ్ ఓవర్ చేసినట్లు సిఐ కెవి స్వామి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-కడియం

మండల కేంద్రమైన కడియం తూర్పు డెల్టా ప్రధాన కాలువలో కర్రల మిల్లు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కాలువలో తేలుతున్నట్లు స్థానికుల ద్వారా అందిన సమాచారంతో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుని వయసు సుమారు 30 ఏళ్ల ఉంటుందని తెలిపారు. కడియం వీఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు కడియం పోలీస్ స్టేషన్ 9440796587, 7995164821 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బైక్‌లో చోరీ కేసుల్లో ఐదుగురి అరెస్ట్

చెడు వ్యసనాలకు బానిసలైన ఐదుగురి వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఇవి..

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉంగుటూరుచెడు వ్యసనాలకు బానిసలై, వాహనాలు చోరీ చేస్తున్న ఇద్దరిని ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఉంగుటూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిడదవోలు మండలానికి చెందిన బొద్దిరి సతీష్, తాతోలు రాముక్కృష్ణ వెలసాంకు అలవాటు పడి, ఉదరు బయట, పార్కింగ్ ప్రదేశాలు, నిర్మానుష్య ప్రదేశాలు, రాత్రి సమయంలో ఇంటి బయట ఉన్న బైకులను అపహరించి అమ్ముకుంటున్నట్లు తెలిపారు. వారిని శనివారం మండల కేంద్రం ఉంగుటూరులో పెట్రోల్ బంకు వద్ద ఎస్ఐ వి.అప్పలరాజు, సిబ్బందితో కలిసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. **మండపేట** పట్టణం తో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ముగ్గురిని టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.ఎస్ఐ హరి కోటి శాస్త్రి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కల్పుష్పు సెంటర్లో ఈ నెల 4న ఓ మోటార్ సైకిల్ చోరీకి గురైంది. పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. జిలేవల జిల్లాలో మోటార్ సైకిల్ చోరీలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా ఎస్పి ఎస్ శ్రీధర్ ఆదేశాలతో రామచంద్రపురం డిఎస్పి రామకృష్ణ, టౌన్ సిఐ అఖిల్ జామ, ఎస్ఐ హరికోటి శాస్త్రి, పోలీస్ కానిస్టేబుల్ సతీష్, రమేష్‌లు ఒక బందంగా ఏర్పాటు చేశారు. మోటార్ సైకిల్ దొంగతనాలు పాల్పడుతున్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం బైపాస్ సంఘం కాలనీ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురిని టౌన్ ఎస్ఐ పట్టుకున్నారు. చెడు వ్యసనాలకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించాలి కోరికతో మోటార్ సైకిల్ దొంగిలించినట్లు గోకవరం మండలం మెల్లేటి మల్లవరం గ్రామానికి చెందిన ముచ్చకర్ల ప్రసాద్, మండపేట మండలం ఇప్పనపాడుకు చెందిన ముక్కా అప్పారావు, గోకవరం మండలం మెల్లేటి మల్లవరం చెందిన బురుకల్లు కాట స్వామిలు జగ్గంపేట, ఏలేశ్వరం, మండపేట టౌన్, పెద్దాపురం లో ఒక్కో వాహనాన్ని, వైజాగ్ లో రెండు చోట్ల దొంగతనం చేసినట్లు వెల్లడించారు. దొంగిలించిన మోటార్ సైకిల్ ను పట్టణంలోని గొల్లపుంత టిడ్కో అపార్ట్మెంట్ వెనుక భాగంలో దాచి పెట్టారు. ఈ మోటార్ సైకిల్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆరు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ రూ.గిలక్షలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. నిందితులను జిల్లా జడ్జి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఈనెల 12 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారని ఎస్ ఐ చెప్పారు.వీరిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేధించిన రామచంద్రపురం డిఎస్పి రామకృష్ణ, టౌన్ సి అఖిల్ జామ, టౌన్ ఎస్ఐ శాస్త్రి, కానిస్టేబుల్ సతీష్, రమేష్ లను జిల్లా ఎస్పీ శ్రీధర్ అభినందించారు.



అరెస్టు చేసిన నిందితులతో సిఐ, తదితరులు

వేడెక్కిన రాజకీయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు వేడెక్కుతున్న ఉష్ణోగ్రతలు..మరోవైపు 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యం రాజకీయ వేడిని పుట్టిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభ్యర్థుల హోరా హోరీ ప్రచారాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. వేసవి ఉష్ణోగ్రతలకు రాజకీయ నేతల సభలు, సమావేశాలతో పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది. టిడిపి, జనసేన కూటమి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గడచిన వారం రోజుల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించి స్థానిక నేతలతో దళం వారీగా సమావేశం అయ్యారు. మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబు అమలాపురం, తూర్పు గోదావరి జిల్లాల్లో విస్తృతంగా రోడ్ షో నిర్వహించి తమ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించుకుంటూ ఎంసలుపాయాలను బుజ్జగించారు. అయితే గోపాలపురం నియోజకవర్గంలో చేదు అనుభవమే ఎదురైంది. చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజుకు వ్యతిరేకంగా నినాదాలు చేయటంతోపాటు అధికార వైసిపి అభ్యర్థి తానేటి వనితకు జైజైలు పలకటం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనతో అధినేత తీవ్ర కోపోద్రిక్తుడై మరోసారి క్రమశిక్షణా పాఠాలు చెప్పి వెనుదిరిగారు. అయితే చంద్రబాబు పర్యటన జిల్లా ప్రజలను ఏ మేరకు ప్రభావితం చేసిందో వేచి చూడాల్సి ఉంది.

బిజెపిలో లుకలుకలు

బిజెపిలో లుకలుకలు మొదలయ్యాయి. ఆ పార్టీ అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి రాజమహేంద్రవరం ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. అదే పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత, ఎపి బిజెపి మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు ఎంపి టికెట్ ఆశించారు. ఆ పార్టీ ప్రకటించకముందే తనే అభ్యర్థినంటూ జిల్లాలో పలు చోట్ల పోస్టర్లు సైతం అతికించుకున్నారు. మరో అడుగు ముందుకేసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఎంపి లేదా అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రకటించారు. అయితే సదరు నేత ఆశలపై ఆ పార్టీ నీళ్లు చల్లింది. దగ్గుబాటి పురందేశ్వరిని అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో సదరు సీనియర్ నేత వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గడచిన తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం, కోనసీమ రైల్వే లైను తదితర ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. ఈటువంటి బిజెపి అభ్యర్థులకు ప్రచారంలోనే పరాభవం తప్పదన్నట్లుగా పరిస్థితి నెలకొంది. తాజాగా జిల్లాలో ప్రచార కార్యక్రమాలు ప్రారంభించిన ఆ పార్టీకి ఎటువంటి అనుభవాలు ఎదురవుతాయో వేచి చూడాలి.

పేపరు మిల్లు కార్మికుల మెరుపు సమ్మె

ఉమ్మడి జిల్లాలో భారీ పరిశ్రమల్లో ఒకటైన ఎపి పేపరు మిల్లులో ఈ వారంలో సమ్మె సైరన్ మోగింది. కార్మికులకు వేతన ఒప్పందం చేయకుండా గత నాలుగేళ్లుగా యాజమాన్యం తాత్సారం చేస్తూ వస్తుంది. ఈ నేపథ్యంలో కార్మికులు దశల వారీ ఆందోళనలు నిర్వహించారు. ఎట్టకేలకు ఉన్నతాధికారుల జోక్యంతో చర్చలు జరిగినప్పటికీ ఫలితం లేకపోయింది. అధికారుల సూచనలను సైతం యాజమాన్యం బేఖాతరు చేయటం నిర్లక్ష్య వైఖరిని దర్పణం పట్టింది. ఈ నేపథ్యంలో చేపట్టిన సమ్మె నేటితో ఐదో రోజుకి చేరింది. సోమవారం మరోసారి చర్చలు నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. అయితే యాజమాన్యం ఏ మేరకు దిగొస్తుందో వేచి చూడాల్సి ఉంది. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో సుమారు 3 వేల మంది కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కూటమి నేతలు కనీస స్పందన లేకపోవటం ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి లేమిని స్పష్టం చేస్తుంది. కార్మికులు ప్రాతినిధ్యం వహించే సమ్మె పతాక స్థాయికి చేరుకుంటున్న నేపథ్యంలో ఇప్పటికైనా స్పందించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సుస్పష్టమవుతోంది.





మీడియా తో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

1,785 పోలింగ్ స్టేషన్లలో శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - జగ్గంపేట

కాకినాడ జిల్లాలో 1785 పోలింగ్ స్టేషన్లలో సిబ్బందిని నియమించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నివాస్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పోలింగ్ స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ ఐవిఎంల భద్రత, వివిధ ప్రాంతాలకు ఎలా పంపుతారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు, వారికి పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల ఏర్పాట్లు జరుగుతున్నాయని, వచ్చేవారం సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కరప

రాజ్యాంగం కల్పించిన ఓటును ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు కోరారు. శనివారం ఎస్ఐ టి.రామకృష్ణతో కలిసి యండమూరు గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఎన్నికలు సక్రమంగా జరగడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఆర్‌టిసి బస్సు వెనుక చక్రంలో మంటలు

ప్రజాశక్తి - సామర్లకోట

రాజమహేంద్రవరం నుంచి కాకినాడ ప్రయాణికులతో వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వెనుక చక్రంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అయితే డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్‌టిసి బస్సు సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ సెంటర్ సమీపంలో బస్సు వెనుక టైర్ నుంచి మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేసి ప్రయాణికులను సురక్షితంగా కిందికి దించి వేశారు. వెంటనే పక్కనే ఉన్న దుకాణం నుంచి నీటిని తీసుకుని మంటలను అదుపు చేశారు. ప్రయాణికులను మరో బస్సు ఎక్కించి పంపించారు. వెనక చక్రం బ్రేక్ పట్టి పోగాలు వచ్చినట్లుగా డ్రైవర్ అనుమానం వ్యక్తం చేశారు.



మంటలు అదుపు చేస్తున్న డ్రైవర్

వెంకటాపురంలో పలువురికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగానే మందులను పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి శ్రీనివాస్, ద్వారంపూడి మణికంఠచక్రవర్తి, ముంగి గంగాధర్, ఎన్ఎస్ఎస్ పిఒలు పి.ప్రశాంతి, రేణుక, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేసిన శ్రీ సద్గురు సాయిబాబు ట్రస్ట్ సేవలు అభినందనీయమని సర్పవరం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎపిఐఐసి డిఇఇఎం జ్యోత్స్న అన్నారు. స్థానిక రమణయ్యపేట భవాని కాంప్లెక్స్ ఎదురుగా ఎపిఐఐసి కాలనీ వద్ద ఉన్న శ్రీ ఆభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీ సద్గురు సాయి బాబా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొలుకొండ రాంబాబు మీనాక్షి దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ, రస్నా చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజు రోజుకు పెరిగి పోతుందని, నిత్యం పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం కాకినాడకు ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తి తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శ్రీ సద్గురు సాయిబాబా ట్రస్ట్ వ్యవస్థాపకులు సాయిరాం మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి ఇంజినీరింగ్ డిఇఇఎం రాధామణి, మేనేజర్ సాయిబాబా, వర్క్ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐని సత్కరిస్తున్న నిర్వాహకులు

జనరల్ నోటీసు

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Succession O.P. No. 2/2024

కక్షిదారులు:
1. బదితమాని శ్రీనివాసు
2. బదితమాని గణేష్ -పిటీషనర్లు

మరియు

Nil -రెస్పాండెంట్లు

పిటీషనర్లు, చనిపోయిన వారి తల్లిదండ్రులకు వీరు తప్ప వేరే ఏ ఇతర వారసులు లేరని గుర్తించి వారికి సక్సెషన్ సర్టిఫికేటు ఇప్పించవలసి కోరుచూ పై నెంబరు పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు విషయంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ది. 16-04-2024వ తేదీ నాడు ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి అభ్యంతరాలు, ఆక్షేపణలను తెలియజేయగలరు. లేని యెడల సదరు పిటీషను గ్రంథంను విచారణ చేసి తీర్మానించుదురని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మంగిపూడి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్ & నోటరీ పబ్లిక్
పెద్దాపురం-533437
పెద్దాపురం
ది.05-04-2024
సెల్: 9246690079

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో
F.D.I.A. 24/2023
in O.S. 62/2020

Between:
యనమదల పరుశురాంబాబు ...పిటీషనర్ / వాది
మరియు
1) యనమదల వీరభద్రరావు
2) యనమదల విజయరత్నం ...రెస్పాండెంట్లు / ప్రతివాది

టు:
యనమదల విజయరత్నం, W/o. వీరభద్రరావు, వయస్సు 38 సం॥లు, గృహిణి, డో.నెం. 1-25/1, పంపాయతీ ఆఫీసు దగ్గర, కాపవరం, రాజమహేంద్రవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు Limits

పై నెంబరు పిటీషనులో వాది 2వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందుకోనందున కాలయాపన చేసేందుకు మీరే ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయుటకు కోర్టు వారు ఉత్తర్వు చేసియున్నారు. పై నెంబర్ పిటీషన్ పై నెంబర్ కోర్టులో ది. 19-04-2024 తేదీన వాయిదా అయి ఉన్నది. ఆ రోజున ఉదయం గం. 10-30 నిం॥కు మీరు పై కోర్టు నందు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తగు ఆక్షేపణ పత్రాలు దాఖలు పరచవలెను. లేని యెడల మీ పరోక్షమున నిర్ణయించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కముజు శ్రీనివాసరావు, అడ్వకేట్
ఇంధ్రపాలెం
కాకినాడ
ది.06-04-2024
సెల్: 99082 65647

నూకాలమ్మ జాతరకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోట గ్రామంలోని నూకాలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఒ తాతం వెంకట సూర్యనారాయణ తెలిపారు. శనివారం ఆలయం వద్ద ధర్మకర్తలతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమై మే 21వ తేదీ వరకు 45 రోజులపాటు ఈ జాతర సాగుతుందన్నారు. 7 వ తేదీ రాత్రి జరిగే ఈ జాగరణ ఉత్సవానికి వేలాదిగా యాత్రికులు తరలివస్తారని వారికి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మన్ గవరసాన వీరాస్వామి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల్లో నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఎంపిడిఒ జె.ఉషారాణి తెలిపారు. శనివారం తిరుపతి, చదలాడ, చంద్రమాంపల్లి, దివిలి గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 11962 మంది పింఛన్ల లబ్ధిదారులు ఉండగా శనివారం సాయంత్రానికి వీరిలో 11960 మందికి పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు. చదలాడ గ్రామంలోని పాండురంగ స్వామి ఆలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు జ్యోతుల పద్మరాజు, ఈశ్వరరావు, భార్గవ్ పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత

మండలంలోని చదలాడ గ్రామానికి చెందిన రాజారత్నం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మణికంఠ శనివారం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న రాజారత్నంకు పింఛను అందజేశారు.

'చేయూత' నిధుల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి ప్రభుత్వం 45 సంవత్సరాల దాటిన మహిళలందరికీ చేయూత పథకం కింద ప్రతి ఏటా రూ.18,500 లు అందజేస్తామని ఎన్నికల్లో ప్రకటించారు. గత ఏడాది ఆగస్టులో వేయాల్సిన చేయూత పథకం నిధులు ఆలస్యంగా 2024 మార్చి 7 అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో స్వయంగా సిఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. ఇప్పటికి నెల రోజులైనా మహిళల ఖాతాల్లో ఆ సొమ్ము జమ కాలేదు. దీంతో లబ్ధిదారులు చేయూత పథకం నిధులపై ఆశలు పెట్టుకుని ఆరా తీస్తుండగా కొందరు బ్యాంకుల చుట్టూ ఆ సొమ్ము కోసం తిరుగుతు న్నారు. ప్రతి ఏటా బటన్ నొక్కిన వారం రోజుల్లోగా నిధులు జమ అయ్యేవి ఈ ఏడాది నెల రోజులైనా సొమ్ములు జమ కాకపోవడంతో ఖాతాల్లో చేయూత నిధులు పడతాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

100 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మల్లిశాల గ్రామంలో శనివారం జగ్గంపేట సిఐ, ఎస్ఐలు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. అక్రమంగా సారా విక్రయిస్తున్న సమాచారం వచ్చిన మేరకు నిర్వహించిన దాడుల్లో ఆ గ్రామానికి చెందిన గీసాల రామా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 100 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.నాగార్జునరాజు తెలిపారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సిడిపిఒ

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాత పెద్దాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి ఉష ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఉష మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఎఎన్ఎం దుర్గ, ఆశా వర్కర్ లలిత, అంగన్‌వాడీ కార్యకర్త తులసి, ఆయా జయ పాల్గొన్నారు.

యానాం వార్తలు

యానాంలో ముగిసిన బ్యాలెట్ ఓటింగ్

ప్రజాశక్తి - యానాం

ఈనెల 19న జరగనున్న ఎన్నికల్లో 85 ఏళ్ల పైబడిన, దివ్యాంగులైన ఓటర్లకు ఓట్లు వేసేందుకు ఈనెల 2నుంచి జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. రెండవ తేదీనుంచి 6వ తేదీవరకు 85 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్స్ నుంచి 110 బ్యాలెట్ ఓట్లు స్వీకరించగా, వికలాంగుల నుంచి 178 ఓట్లు మొత్తం 288 ఓట్లు బ్యాలెట్ బాక్స్ ద్వారా స్వీకరించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్.మునిస్వామి తెలిపారు. మొత్తం 302 బ్యాలెట్ ఓట్లకు 288 ఓట్లు పోల్ అయ్యాయని, 14 ఓట్లు పోల్ అవ్వలేదని ఆయన తెలిపారు.

మల్లాడి సత్తిబాబు ప్రచారం

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 19న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.వైద్యలింగం ను గెలిపించాలంటూ యానాం ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్తిబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం గిరియాం పేట, దరియాలతిప్ప, దొమ్మేటిపేట, సీతారామ నగర్ గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మేలు చేస్తుందని ఆయన ఆకాంక్షించారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లాడి వీరాస్వామి, ప్రసాద్ రాజు, సత్యనారాయణ రాజు, లంకే అంజయ్య, కె.శ్రీను, సుబ్బారావు, చక్రవర్తి, బంగారం పాల్గొన్నారు.

ముషినికి సీటు కేటాయించకపోవడం దారుణం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముషిని రామకృష్ణారావుకు సీటు కేటాయించకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు అభిప్రాయపడ్డారు. శనివారం ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పి.ఉదయభాస్కరవర్మ, ముమ్మిడివరం నగర పంచాయతీ అధ్యక్షుడు శివప్రసాద్, రెడ్డి త్రిమూర్తులు ఓ ప్రకటనను విడుదల చేశారు. గత కొన్ని దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారిని విస్మరించడం సరికాదని అన్నారు. నిస్వార్థ మొన్న పార్టీలోకి వచ్చిన దుర్గాభవ్వానికి పెద్దిన వారికి టికెట్లు కేటాయించడం వల్ల కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడైన ముషిని రామకృష్ణారావుకు సీటును కేటాయించకపోవడం పార్టీ శ్రేణులను నిరుత్సాహానికి గురిచేసిందని అభిప్రాయపడ్డారు.

In the Court of the IV Addl. Junior Civil Judge, Kakinada
O.S. No. 317 of 2022

Between:
Mavuri Srinivas, S/o. Santosh Kumar, D.No. 31-4-101, Dollavari Street, Suryanarayanapuram, Kakinada. ...Plaintiff

AND

Gullapudi Sivannada Kiran, S/o. late G.N.V.N.S.Vara Prasad, Hindu, aged 46 years, D.No. 28-7-52/P, Chitturi vari Street, Kakinada. ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు గౌరవ పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 23-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం

S.V.S.KRISHNA PRASAD
N.S.GANESH
Advocates, Rajahmundry
Cell:9848067468

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 645/2023

Between:
ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ (Federal Bank) ...వాది
మరియు
సాగిరెడ్డి లతా భార్గవి ...ప్రతివాది

To,
సాగిరెడ్డి లతా భార్గవి, W/o. రాంబాబు డో.నెం. 4-164, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం.

ప్రకటన

పై నెంబరు కేసులో పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం ది. 23-04-2024 సం॥ తేదీ నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో ఉదయం గం. 10-30 ని॥లకు మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల సదరు కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మళ్ల నరసింహారావు, అడ్వకేట్
డో.నెం.1-9-7, శ్రీరామ్ నగర్,
కాకినాడ - 533 003.
కాకినాడ
ది.06-04-2024
సెల్ : 9848277373

In the Court of the 7th Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 988/2023

Between:
State Bank of India, Sarpavaram Junction Branch, Kakinada, Rep. by its Branch Manager. ...Plaintiff

AND

Kapilavai Ramananda Kumar ...Defendant

To:
Kapilavai Ramananda Kumar, S/o. Bala Saraswathy Swami, Hindu, aged 58 years, D.No. 17-24-9, Plot No. 301, Sarada Sadan, Vangaveeti vari Veedhi, Seethampeta, Sriram Nagar, Rajamahendravaram - 533105.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండ కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 12-04-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMOJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

మహారాజశ్రీ 5వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 820/2021

Between:
Kamal Narang, S/o. Vishindas Shamdas Narang, Hindu, aged 45 yrs, Business, D.No. 46-12-17/1, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ...Plaintiff

AND

Suthapalli Siri and Others ...Defendants

Suthapalli Siri, W/o. late Venkata Pawan Kumar, aged 32 years, Hindu, House wife, D.no. 82-16-6, Burma Colony, A.V.A.Road, 5th Street, Rajamahendravaram. ...1st Defendant

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 18-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)

రాజమండ్రి
03-4-2024
జి.శ్రీనివాసరావు
అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 105/2021
O.S. No. 820/2021

Between:
Kamal Narang, S/o. Vishindas Shamdas Narang, Hindu, aged 45 yrs, Business, D.No. 46-12-17/1, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ...Petitioner/ Plaintiff

AND

Suthapalli Siri and Others ...Respondents/ Defendants

Suthapalli Siri, W/o. late Venkata Pawan Kumar, aged 32 years, Hindu, House wife, D.no. 82-16-6, Burma Colony, A.V.A.Road, 5th Street, Rajamahendravaram. ...1st Respondent/ Defendant

పై నెంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 18-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)

రాజమండ్రి
03-4-2024
జి.శ్రీనివాసరావు
అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the Honourable Junior Civil Judge at Anaparthi
O.S. No. 145/2023

Between:
Nallamilli Prabhakara Reddy ...Plaintiff

AND

Smt. Sanagasetti Parvathi and Others ...Defendants

To:
D-2: Sanagasetti Sathibabu, S/o (late) Senagasetti Srinu, aged 40 years, Hindu, Business and Property Owener, R/o. D.No. 1-223, Chekradwarabandham Village, Rajanagaram Mandal, E.G.District.

D-3: Senagasetti Veerababu, S/o (late) Senagasetti Srinu, aged 38 years, Hindu, Business and Property Owener, R/o. D.No. 1-223, Chekradwarabandham Village, Rajanagaram Mandal, E.G.District.

పై నెంబరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 29-04-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.రామారావు, అడ్వకేట్
డోర్ నెం. 1-212, తిమ్మాపురం
కాకినాడ, సెల్: 9912619911